క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరుతున్న నాయకులు

ధర్మారం: బీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ హఫీజ్ శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం ధర్మారం కాంగ్రెస్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సమక్షంలో హఫీజ్‌తో పాటు మండల పరిషత్ కోఆప్షన్ మాజీ సభ్యుడు ఎండీ బాబా పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వెల్గటూర్ మాజీ ఎంపీపీ పానుగోటి శ్రీనివాస్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, నాయకులు కాడె సూర్యనారాయణ, దేవి జనార్దన్, సోగాల తిరుపతి, ఓరం చిరంజీవి, తాళ్లపెల్లి లింగయ్య, జవ్వాజి మధు, దేవి అఖిల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేయాలి



మాట్లాడుతున్న శ్రీనుబాబు

ముత్తారం: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే నాలుగు గ్యారంటీలను అమలు చేసిన కాంగ్రెస్ మరో రెండు గ్యారంటీలను ఎన్నికల అనంతరం అమలు చేస్తుందని శ్రీపాదట్రస్టు చైర్మన్, మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. శుక్రవారం ముత్తారంలో పార్టీ విస్తృత కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీని గెలిపించడానికి కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ, ఆనంద్, మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్‌మోహన్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, ఎంపీటీసీ దొడ్డ గీతరాణి, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సుచరిత

కమాన్‌పూర్: మండలంలోని గొల్లపల్లె గ్రామంలో ఓటుహక్కు వినియోగంపై ఉపాధిహామీ కూలీలకు మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత శుక్రవారం అవగాహన కల్పించారు. ఓటుహక్కు కలిగిన వారు నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలతో కలిగే నష్టాలు, పోక్సో చట్టం, గృహహింస, లైగింక వేధింపులపై మహిళలకు వివరించారు. ఎంపీవో శేషయ్యసూరి, పంచాయతీ కార్యదర్శి మారుతి, ఫీల్డ్ అసిస్టెంట్ రవి పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న స్వప్న

మంథని: ఉపాధి కూలీలు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టు స్వప్న అవగాహన కల్పించారు. శుక్రవారం మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో ఉపాధి కూలీలకు ఓటు హక్కు ప్రాముఖ్యం, మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు పిల్లలను ఒత్తిడికి గురి చేయొద్దన్నారు. పంచాయతీ కార్యదర్శి అరుణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఏనుగు గుర్తుకు ఓటు వేయాలి

జూలపల్లి: వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించే పార్టీలను, రాజ్యాంగం మార్చుతామని చెప్పే నేతలను రాజకీయంగా భూస్థాపితం చేయాలని బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సీపెల్లి కొమురయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం బీఎస్పీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నాయకులు బొంకూరి దుర్గయ్య, సాతూరి అనిల్, రాజయ్య, కాంపెల్లి బాబు, రంజిత్, జూలపల్లి ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు సది, మహేందర్ ఉన్నారు.

తాగునీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు



నీటి సరఫరాను పరిశీలిస్తున్న అధికారులు



వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో నీటి సరఫరా విషయమై గ్రామస్తులతో మాట్లాడారు. అవసరమైన ప్రాంతాలకు పైప్‌లైన్ పనులు యుద్ధప్రాతిపదికన చేపడుతున్నామని పేర్కొన్నారు. వేసవిలో తాగునీటి సరఫరా మెరుగ్గా చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధు, ఎంపీవో సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి, మాజీ సర్పంచ్ అరికిల్ల లక్ష్మయ్య ఉన్నారు.

నీటి సరఫరా తీరు పరిశీలన

పాలకుర్తి: మండలంలోని పలు గ్రామాల్లో నీటి సరఫరా తీరును పరిశీలించేందుకు సంబంధిత అధికారులు శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ గంగాధర శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ సునీల్, ఏఈ కోర్నల్, గ్రిడ్ ఈఈ పూర్ణచందర్, వంశీలతో కూడిన బృందం మండలంలోని జీడీనగర్, బీసీకాలనీ, లక్ష్మీపురం, ఎల్కలపల్లి తదితర గ్రామాల్లో పర్యటించింది. ఇంటింటా తిరుగుతూ నల్లాల ద్వారా నీటి సరఫరా తీరును పరిశీలించారు. స్థానికులకు అడిగి నీటి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామాల్లో ఎక్కడైనా పైప్‌లైన్ లీకేజీలు ఉన్నా, నీరు సక్రమంగా రాకున్నా తమ దృష్టికి తీసుకురావాలని స్థానికులకు సూచించారు. ఎంపీడీవో శశికళ, ఎంపీవో షబ్బీర్‌పాషా పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే ప్రజలకు మేలు



పెద్దపల్లిరూరల్: ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లిరూరల్: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే ప్రజలందరికీ మేలు కలుగుతుందని, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తామని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట, అందుగులపల్లి, రాఘవాపూర్, దేవునిపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో ఉపాధిహామీ పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి ఓటు అభ్యర్థించారు. జెడ్పీటీసీ బండారి రామ్మూర్తి, సత్యనారాయణరెడ్డి, వెంకటేశం, నర్సింహరెడ్డి, రాజేందర్‌రెడ్డి, సంతోష్, రాజయ్య, ప్రదీప్, శ్రీనివాస్, సదయ్య, మధు పాల్గొన్నారు.

పెద్దపల్లి ఎంపీగా వంశీకృష్ణను గెలిపించాలి

ఎలిగేడు: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని లాలపల్లి, ధూళికట్ట, రాములపల్లి గ్రామాల్లో ఉపాధిహామీ కూలీలను, హమాలీ కార్మికులను కోరరు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు, మాజీ సర్పంచులు బాలసాని పర్శరాములుగౌడ్, సింగిరెడ్డి ఎల్లవ్వ, దుగ్యాల శ్వేత, సింగిల్‌విండో డైరెక్టర్ పుల్లారావు, నాయకులు తిరుమల్‌రెడ్డి, శ్రీనివాసరావు, రాజేశ్వర్‌రెడ్డి, కొండయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలోని ఐదు డివిజన్ల ఏరియాల్లో శుక్రవారం కాలనీ కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కోరారు. యైటింక్లయిన కాలనీ పట్టణ మసీదుల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మీర్జా అఫ్సర్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, దామోదర్‌రావు, రాజు, చక్రపాణి, వికాస్‌రెడ్డి, రాములు, సల్లావుద్దీన్, తిరుపతి, అంజయ్య, ప్రశాంత్, కిషన్ నాయక్, తిరుపతిరెడ్డి, సంపత్‌రెడ్డి సునీత, అనిత, స్వర్ణలత, రాకేశ్ పాల్గొన్నారు.

జ్యోతినగర్: ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు ఓటు వేయాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొలిపాక సుజాత అన్నారు. శుక్రవారం రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్‌లో ఆమె ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. జిల్లా అధికార ప్రతినిధి వెంగల బాపు, మాజీ కార్పొరేటర్ వెంగల పద్మలత, డివిజన్ ఇన్‌చార్జి ఈదునూరి రవి, కుంట భాగ్యలక్ష్మి, నర్సయ్య, మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఉపాధిహామీ కాంగ్రెస్ ఘనతే

రామగిరి: మండలంలోని రాజాపూర్ గ్రామంలో ఎంపీపీ ఆరెల్లి దేవక్క ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, మండల ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, నాయకులు ఉడుత శంకర్, కలవేన శ్రీకాంత్, పుల్లెల కొమురయ్య, పుల్లెల సతీశ్, తిరుపతి, ఎం డీ.చోటామియా, మాటేటి రవి పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్‌లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. పార్టీ జిల్లా నాయకులు పులి ఇంద్రకరణ్‌రెడ్డి, సబ్బని రాజమల్లు, మాజీ ఎంపీటీసీ జనగామ రవి, నాయకులు సురేశ్, దేవేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్: పట్టణంలోని పూసాల రోడ్డు 9వ వార్డులో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. గదాసు రవీందర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

హోటల్‌లో కాంగ్రెస్ వినూత్న ప్రచారం

ఓదెల: మండలంలోని కొలనూర్‌లో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్ ఆధ్వర్యంలో హోటల్‌లో టిఫిన్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ప్రచారం చేశారు. నాయకులు మాజీ సర్పంచ్ కుంచం మల్లయ్య, నాయకులు శంకర్, ఓదెల రాజయ్య, నర్సయ్య పాల్గొన్నారు. మండలంలోని పిట్టలఎల్లయ్యపల్లె, హరిపురం గ్రామాల్లో ఉపాధి పనుల వద్ద ప్రచారం చేశారు. కాంగ్రెస్ ఓదెల మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ పిట్టల రవికుమార్, నాయకులు ఎడవెల్లి జైపాల్‌రెడ్డి, కాసారపు శ్రీనివాస్, గట్టుయాదవ్, బిక్షపతియాదవ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న మాజీ జెడ్పీటీసీ రమేశ్

సుల్తానాబాద్: పట్టణంలోని సోడాల శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థికసాయం చేసేందుకు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ముందుకు వచ్చారు. వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరిస్థితి మెరుగుపరిచేందుకు రూ.21,600 అందజేశారు. ఎలిగేటి రమేశ్, చొప్పరి సుమన్, కొమురవెల్లి భాస్కర్, చిలగాని ప్రవీణ్, ఆవుల శివ, కామని విజయ్‌కుమార్, నవీన్, టీకే శ్రీనివాస్, అంతటి సంతోష్‌గౌడ్, బూరుగు సంతోష్, మాదర బోయిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'ఆదర్శ'లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం



లింగాపూర్ ఆదర్శ విద్యాలయం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామ శివారులో ఉన్న ఆదర్శ (మోడల్) విద్యాలయంలో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సారాతస్నీమ్ తెలిపారు. విద్యాలయంలో గంటల పద్ధతి (హవర్లీ బేసిస్)పై పని చేసేందుకు నియమించనున్నట్లు పేర్కొన్నారు. కెమిస్ట్రీ సబ్జెక్టు, పీఈటీ పోస్టులకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఎంఎస్సీ కెమిస్ట్రీ/బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులని, విద్యార్హతలకు సంబంధించి జిరాక్స్ కాపీలతో మే 16లోగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నేరుగా సంప్రదించాలని కోరారు. ఎంపికైన వారికి గరిష్ట వేతనం నెలకు రూ.18,200గా నిర్ధారించారు.

యువత సమాజాభివృద్ధిలో పాలుపంచుకోవాలి



పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: యువత సమాజాభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురం సూర్య కోరారు. ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రగతిశీల, అభ్యుదయ భావాలు, దేశభక్తి, లౌకిక ప్రజాస్వామ్య ఆలోచనలతో ముందుకు సాగేలా ఏఐవైఎఫ్ పాటుపడుతుందన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు మానస్‌కుమార్, ఉదయ్, అంజి, అస్లాం, రాజు, విజయ్ ఉన్నారు.

కనగర్తిలో ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ఓదెల: మండలంలోని కనగర్తి గ్రామంలో ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. సీపీఐ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శ్రీరామోజు లక్ష్మీరాజం, పెర్క కరుణాకర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఓటర్ సహాయ కేంద్రం ప్రారంభం

మంథని: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మంథని నియోజకవర్గం పది మండలాల పోస్టల్ బ్యాలెట్, సర్వీసు ఓటర్ల సహాయార్థం మంథని తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ల సహాయ కేంద్రం ఏర్పాటు చేసినట్లు సహాయ రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్ తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటుందని, ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మీడియా నోడల్ అధికారి తూము రవీందర్, మంథని డిప్యూటీ తహసీల్దార్ గిరి ఉన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ఎలిగేడు: మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 11గంటలకు ఎంపీపీ తానిపర్తి స్రవంతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భాస్కర్‌రావు తెలిపారు. మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో సూచించారు.

కేసీఆర్ రోడ్ షోకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

ఎలిగేడు: రామగుండం నియోజకవర్గంలో శుక్రవారం రాత్రి బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించిన రోడ్‌షోకు మండలం నుంచి 1200మంది తరలివెళ్లినట్లు ఎంపీపీ స్రవంతి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి తెలిపారు.

ఆర్థిక చేయూత

ఎలిగేడు: బహుజన ఏకలవ్య ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు దొడ్డవనేని దివ్యరామారావు బాసరలో ఐఐటీ చదువుతున్న మండలంలోని సుల్తాన్‌పూర్‌కు చెందిన చిటుకూరి గణేశ్‌కు శుక్రవారం రూ.10వేలు అందజేశారు. మాజీ సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు చేతుల మీదుగా విద్యార్థి తల్లికి అందజేశారు. సంస్థ అధ్యక్షుడు మానుపాటి రాజయ్య, ప్రధాన కార్యదర్శి మొగిలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వడదెబ్బతో రైతు మృతి

ఓదెల: మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన గాండ్ల లింగయ్య(60) అనే రైతు వడదెబ్బతో గురువారం మృతిచెందాడు. కుటుంబసభ్యుల వివరాల ప్రకారం వ్యవసాయ పనుల కోసం వెళ్లిన లింగయ్య వడగాల్పుల తాకిడికి తట్టుకోలేక అస్వస్థతకు గురయ్యారు. కాగా శుక్రవారం మృతిచెందాడు. మృతుడికి భార్య భారతమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

క్రీడా మైదానంలో కొనుగోలు కేంద్రం



సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటుతో ఇబ్బంది ఉందని వాకింగ్ చేసే వారితో పాటు క్రీడాకారులు వాపోతున్నారు. వాకర్స్, క్రీడాకారులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాన్ని మరో ప్రాంతానికి మార్చాలని కోరుతున్నారు.

చిన్నారుల కోసం స్విమ్మింగ్ పూల్



స్విమ్మింగ్‌పూల్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ప్రగతినగర్‌లోని ట్రినిటి ప్రైమరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్విమ్మింగ్‌పూల్‌ను మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. వేసవిలో విద్యార్థులకు స్విమ్మింగ్‌పూల్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.

ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్ఈ, అధికారులు

మంథని: విద్యుత్ శాఖ సూచించిన భద్రత సూచనలు, ప్రతి వినియోగదారుడు పాటించాలని ఆ శాఖ ఎస్ఈ బొంకూరు సుదర్శన్ సూచించారు. శుక్రవారం మంథనిలో విద్యుత్ వారోత్సవాలను నిర్వహించారు. విద్యుత్ ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో ఈదురుగాలులతో, ప్రకృతి వైపరీత్యాలతో ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తుంటాయన్నారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రైతులు వ్యవసాయ కరెంట్ మోటార్లు, పంపుసెట్లు వినియోగించేటప్పుడు పుల్ వాల్స్, సర్వీస్ వైర్ల ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడంతో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని జాగ్రత్తలు తీసుకోవాలని డీఈఈ ఈశ్వర ప్రసాద్ వివరించారు. ఏఈ మల్లయ్య, పెద్దపల్లి టెక్నికల్ డీఈ రవి, ఏడీఈ ఠాకూర్, మంథని సబ్ డివిజన్‌లోని ఏఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి నుంచే ఓటేసిన అవ్వ

- స్ఫూర్తిగా నిలిచిన శతాధిక వృద్ధురాలు



ఓటు వేస్తున్న లక్ష్మీనర్సు

కోల్‌సిటీ: గోదావరిఖనిలో సుంక లక్ష్మీనర్సు అనే శతాధిక వృద్ధురాలు శుక్రవారం ఇంటి దగ్గరే పోస్టల్ బ్యాలెట్ ద్వారా లోక్‌సభ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకొని అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. స్థానిక కల్యాణ్‌నగర్‌కు చెందిన ఆక్యుపంక్చర్ డాక్టర్ సుంక నారాయణ దగ్గర ఉంటున్న తల్లి లక్ష్మీనర్సును, ఎన్నికల అధికారులు ఇంటికి వెళ్లి ఓటు వేయించారు. కొడుకు నారాయణ సహకారంతో తన ఓటుహక్కును వినియోగించుకున్నట్లు లక్ష్మీనర్సు ఆనందంతో తెలిపారు. తనలాంటి వృద్ధులకు ఇంటికాడ నుంచే ఓటువేసే అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు.

ఓటు వినియోగించుకున్న దివ్యాంగుడు

కోల్‌సిటీ: గోదావరిఖని సంజయ్‌నగర్‌కు చెందిన మానసిక దివ్యాంగుడైన బొడ్డు శ్రీనివాస్ శుక్రవారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా లోక్‌సభ ఎన్నికల సందర్భంగా తన ఓటును వినియోగించుకున్నాడు. శ్రీనివాస్ ఇంటికే వెళ్లిన ఎన్నికల సిబ్బంది, శ్రీనివాస్‌తో అతని సోదరుడు బొడ్డు రాజేశం సహకారంతో ఓటు వేయించారు.

బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి



ఓటు అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

సుల్తానాబాద్‌రూరల్: మోసపూరిత మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు ఓటేసి అన్యాయం కావొద్దని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల, నారాయణపూర్, కొదురుపాక, దేవునిపల్లి గ్రామాల్లో శుక్రవారం బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ బాలాజీరావు, సింగిల్‌విండో చైర్మన్ సందీప్‌రావు, నాయకులు రామారావు, రాజమల్లయ్య, మనోజ్‌గౌడ్, భూమేశ్, సురేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు ఓటేయొద్దు

పెద్దపల్లిరూరల్: 'మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వాళ్లు చెప్పిన మోసపు మాటలు నమ్మి వాళ్లకు అధికారం ఇచ్చిండ్రు. మళ్లోసారి మోసపోకుండా మన ఇంటి పార్టీ అయిన బీఆర్‌ఎస్‌కే ఓటు వేసి కాంగ్రెస్, బీజేపీ వాళ్లకు బుద్ధి చెప్పాలి' అని మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కోరారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వలలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్‌తో పాటు నాయకులు రాములు, కొమురయ్య, శ్రీనివాస్, నర్ల అంజయ్య, రవి, లింగన్న, శ్రీనివాస్, బాపు, వినీత్‌పాల్గొన్నారు.

జూలపల్లి: కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ కోరారు. మండలంలోని తేలుకుంటలో ఉపాధి హామీ పనులు చేస్తున్న స్థలం వద్ద, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ కార్మికులతో మాట్లాడారు. నాయకులు కంది చొక్కారెడ్డి, ఎంపీటీసీలు కత్తెర్ల శ్రీనివాస్, తమ్మడవేని మల్లేశ్, చొప్పరి శేఖర్, నర్సింగం, నల్లల స్వామి, రాజేశం, అంజయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

కాల్వశ్రీరాంపూర్: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పందిల్ల, తారుపల్లి, మల్యాల, గంగారం గ్రామాల్లో శుక్రవారం ఎంపీపీ నూనేటి సంపత్ ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. మాజీ సర్పంచులు సిలారపు మల్లయ్య, గోనె శ్యాం, బైరం రమేశ్, జక్కె రవీందర్‌గౌడ్, నాయకులు వెంకట్‌రెడ్డి, కుమార్‌యాదవ్, సతీశ్, అశోక్, సదానందం పాల్గొన్నారు.

దేశ భద్రత బీజేపీతోనే సాధ్యం



రామగుండం: ప్రచారంలో కందుల సంధ్యారాణి

రామగుండం: దేశానికి భద్రత కల్పించడం బీజేపీతోనే సాధ్యమని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, పాలకుర్తి జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి అన్నారు. అంతర్గాం మండల పరిధి పాట్యాల గ్రామంలోని ఉపాధి కూలీలను శుక్రవారం కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎంపీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో మండల అధ్యక్షుడు బాణాల స్వామి, మిట్టపల్లి సతీశ్, బర్పటి నారాయణ, ధర్మాజి సుదర్శన్, వేల్పుల శ్రీధర్, బోడకుంట మల్లేశ్, కందుల సత్తయ్య, ఉదయ్, బొంతు రఘు, రాంబాబు, జూల విజయ్ పాల్గొన్నారు.

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ ఎన్టీపీసీ టీటీఎస్ మైదానంలో బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఐదో డివిజన్ నర్రాశాలపల్లెలో బాగాల స్వామి ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. అభయాంజనేయ శక్తి కేంద్రం ఇన్‌చార్జి రామస్వరూప, జనగామ శ్రీనివాస్, సప్ప నాగరాజు, లైసెట్టి రవి, మధు, కాంపెల్లి రవి, చిలుముల స్వరూప పాల్గొన్నారు. మండల అధ్యక్షులు మిట్టపెల్లి సతీశ్‌కుమార్, విజయ్, కమలాకర్, రమేశ్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి ఈదునూరి చిరంజీవి, రాజు, బూత్ అధ్యక్షుడు తిరుపతి పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను గెలిపించాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల సురేశ్‌రెడ్డి కోరారు. సుల్తానాబాద్ మండలం కనుకుల, రామునిపల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు రాజన్నపటేల్, రామస్వామి, కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్: దేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకే మరోసారి అధికారం అప్పగించేందుకు బీజేపీకి ఓటు వేయాలని పార్టీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ కోరారు. పెద్దపల్లి మండలం భోజన్నపేటలో శుక్రవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

రేవంత్‌రెడ్డి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

ధర్మారం: ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన సీఎం రేవంత్‌రెడ్డి జనజాతర సభకు ధర్మారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. మండలంలోని 29 గ్రామాల నుంచి పార్టీ నాయకులు తరలివెళ్లారు.